క్లుప్తంగా

బస్టాండ్ కూల్చివేత పనులు ప్రారంభం



ఎల్లారెడ్డి: పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఆర్టీసీ బస్టాండ్ కూల్చివేత పనులను మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటి స్థానంలో రూ. 3 కోట్ల మున్సిపల్ నిధులతో కొత్త బస్టాండు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

బీటీ రోడ్డు పనులు..

రాజంపేట: ఆర్అండ్‌బీ శాఖ ద్వారా తలమడ్ల రైల్వే స్టేషన్ నుంచి పొందూర్తి పెట్రోల్ పంపు వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు పొందూర్తి గ్రామ సర్పంచ్ పని గంగకిషన్ తెలిపారు. వీటి కోసం రూ. 74.20 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.

రహదారులపై మట్టి తొలగింపు

పిట్లం: మండల కేంద్రమైన పిట్లం ప్రధాన రహదారులపై ఉన్న మట్టి, ఇసుకను ఆదివారం పంచాయితీ కార్మికులు తొలగించారు. పంచాయితీ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ రహదారులపై మట్టి, ఇసుక పేరుకుపోవడంతో దుమ్ము కళ్లల్లో పడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని తొలగించినట్లు తెలిపారు.

30న చలో ఢిల్లీ

కామారెడ్డి టౌన్: విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల సమస్యలపై 30, 31 తేదీల్లో తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ కుంబాల లక్ష్మణ్‌యాదవ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్ పాల్గొన్నారు.

పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలి



దోమకొండ: డ్వాక్రా సంఘ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో డ్వాక్రా సంఘాల మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభయహస్తం, స్త్రీనిధి, వడ్డీలేని రుణాలు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్, నాయకులు భూపాల్‌రెడ్డి, బాపురెడ్డి, లక్ష్మన్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బహుజనులకు రాజ్యాధికారం రావాలి



కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం రావాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం లక్ష్యంగా బీఎల్ఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. 25న హైదరాబాద్‌లో జరిగే బీఎల్ఎఫ్ 5వ రాష్ట్ర ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్దిరాములు, జబ్బార్ నాయక్, వడ్ల సాయికృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నిజాంసాగర్: నేపాల్‌లో వచ్చే నెల 20 నుంచి నిర్వహించనున్న ఇంటర్నేషనల్ అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న గిర్నితండాకు చెందిన సాయిసిద్దార్థకు బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, సత్యనారాయణ, గైని విఠల్, నర్సింహారెడ్డి రూ. 41 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సాయి సిద్దార్థ అచ్చంపేట మోడల్ పాఠశాలలో చదువుతున్నాడు.

లింగంపేట: కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కొర్పోల్‌కు చెందిన చిన్న సాయిలు చికిత్స నిమిత్తం లింగంపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నే హితులు రూ. 45 వేలు ఆర్థిక సహాయం అందించారు. సాయిలు స్నేహితులైన నవీన్, భూ పతి, రంజిత్‌రెడ్డి, సుదర్శన్, శంకర్, కాశీరాం, రాజు కుటుంబసభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఇదిలా ఉండగా కొట్టాల్‌గడ్డ తండాకు చెందిన పోమ్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందగా స్థానిక సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

దళితబంధుతో పాలవెల్లువ

- పాడిపరిశ్రమతో ఉపాధి
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

నిజాంసాగర్(జుక్కల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకం ద్వారా పలు కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. దళితబంధు పథకం కింద అర్హులైన ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. మండలంలో 42 పంచాయతీల్లో 1,286 దళిత కుటుంబాలు ఆ పథకం కింద లబ్ధిపొందగా వివిధ రంగాలకు చెందిన యూనిట్లను ఎంపిక చేసుకొని లబ్ధి పొందుతున్నారు. పాడిపరిశ్రమ కింద 520 పాడి గేదెలను లబ్ధిదారులకు అందించారు. పాడి గేదెల సంరక్షణ కోసం ప్రత్యేకంగా షెడ్లు, తాగునీటి సదుపాయం, పశుగ్రాసం, దాణాను అందుబాటులోకి తీసుకువచ్చారు. కొందరు లబ్ధిదారులు పాడి గేదెల ద్వారా రోజుకు రూ. 800 వరకు సంపాదిస్తున్నారు.



దళితబంధు పథకం ద్వారా కొనుగోలు చేసిన గేదెలు

పేదలకు ఎంతో ఉపయోగం



దళిత బంధు పథకం పేదలకు ఎంతో ఉపయోగం. ఆ పథకం ద్వారా రెండు పాడి గేదెలు తీసుకున్నా. రోజుకు 8 నుంచి 10 లీటర్ల చొప్పున పాలు విక్రయిస్తున్నా. పాడి గేదెల పెంపకంతో పాటు వ్యవసాయ భూమిలో బోరు వేసుకొని పంట సాగు చేసుకుంటున్నా.

– మల్లోడ్డి రాములు, మహమ్మద్‌నగర్

అభివృద్ధి పనులను పరిశీలించిన స్పీకర్

బాన్సువాడ టౌన్: అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 1.20 కోట్లతో పట్టణంలోని అంగడి బజారు నుంచి సంగమేశ్వర కాలనీ వరకు చేపడుతున్న డ్రైనేజీ పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఎల్లయ్య చెరువులోకి మురికి నీరు రాకుండా కట్ట పక్కన డ్రైనేజీని నిర్మిస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. అనంతరం సంగమేశ్వర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించి నాణ్యత పాటించాలని సూచించారు. ఆయన వెంట నాయకులు కృష్ణారెడ్డి, ఏజాస్, మోహన్‌నాయక్, గోపాల్‌రెడ్డి, బాడి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

నిజాంసాగర్(జుక్కల్): పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జుక్కల్ మండలం ఖండెబల్లూర్ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఎం నాయకులు సురేశ్‌గొండ, ఆడేప్ప, మోతిరాంనాయక్, రాములు, అహ్మద్, హుస్సెన్, మహిబూబ్, విటల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి



కారోబార్ల సంఘం నాయకులు

ఎల్లారెడ్డిరూరల్: హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించనున్న కారోబార్ల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ కోరారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కారోబార్ల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుర్గాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం



ఆధార్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో ఆదివారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆధార్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇక నుంచి ఆధార్‌కార్డు కోసం బాన్సువాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మాజీద్ ఖాన్, నాయకులు దివిటి శ్రీనివాస్, కిషోర్ యాదవ్, మైశాగౌడ్, కంది మల్లేష్, రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేసే వరకు పోరాటం

కామారెడ్డి అర్బన్: మాదిగలకు అన్యాయం జరిగితే న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తానని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రుసేగాం భూమయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సలేంద్ర బాబురావు, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శంకర్‌ల అధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ అధ్యక్షుడుగా భూపతి, ప్రధాన కార్యదర్శిగా రవి, అధికార ప్రతినిధిగా రామస్వామి, ఉపాధ్యక్షులుగా కాశీరాం, అంజయ్య, చందు, కోశాధికారిగా దాకయ్య, ప్రచార కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా పోచయ్యలు ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు ఎల్లవ్వ, సలేంద్ర సాయి, బొట్టు శ్రీను, రమేష్, కిరణ్, సుభాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ప్రతినిధులను సన్మానిస్తున్న నేతలు

కార్యవర్గం ఎన్నిక

■ **భట్రాజ్ జిల్లా కార్యవర్గం..**



ప్రమాణస్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

కామారెడ్డి టౌన్: భట్రాజ్ సంఘం జిల్లా కమిటీని ఆదివారం కామారెడ్డిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా పద్మజ, ఉపాధ్యక్షులుగా రాజేందర్ రాజు, మనోహర్ రాజు, కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా సాయి సుమంత్, కోశాధికారిగా కృష్ణంరాజు ఎన్నికయ్యారు. అదేవిధంగా సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వరరాజు, ప్రచార కార్యదర్శిగా ప్రసాద్ రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకటరామరాజు, విద్యాసాగర్, నరసింహలను ఎన్నుకున్నారు.

■ **ఆదివాసి నాయక్‌పోడ్..**

నిజాంసాగర్: ఆదివాసి నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడుగా మెట్ట పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా కొంకి గణేశ్, ఉపాధ్యక్షులుగా సుబాష్, సాయిలు, గంగారాం, కోశాధికారిగా టెంకటి సాయిబాబ, సాంస్కృతిక కార్యదర్శిగా సంజవులు, జముల శంకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సమస్యల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామని వెల్లడించారు.

■ **విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం**



నాగరాజు చారి

రాజంపేట: రాజంపేట విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కమ్మరి నాగరాజు చారి, ఉపాధ్యక్షులుగా కుంభాజి ముత్యం చారి, కోశాధికారిగా కుంభాజి నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శిగా కమ్మరి రాజు చారి ఎన్నకయ్యారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కమ్మరి శ్రీనివాస్, వడ్ల రాము, హన్మండ్లు, శంకరాచారి, కమ్మరి నరేష్ తదితరులు పాలల్గొన్నారు.

క్రీడా సమాచారం

■ **విజేతలకు బహుమతులు**



విజేతలను అభినందిస్తున్న సర్పంచ్ రవితేజగౌడ్

కామారెడ్డి రూరల్: సదాశివనగర్‌లో పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో గర్గుల్ గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు సర్పంచ్ చింతల రవితేజగౌడ్ నగదు బహుమతి అందజేసి అనంతరం వారిని అభినందించారు.

దోమకొండలో..

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ఆదివారం గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతగా నిలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సర్పంచ్ నల్లపు అంజలి, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, గడికోట ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జీ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్

■ **విజేత బాన్సువాడ జట్టు**



విజేతలకు షీల్డు అందజేస్తున్న నిర్వాహకులు

నిజాంసాగర్: మండలంలోని దూప్‌సింగ్ తండాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన బాన్సువాడ జట్టుకు రూ. 25 వేల నగదు బహుమతి అందజేశారు. రన్నర్‌గా నిలిచిన దూప్‌సింగ్‌తండా టీంకు రూ. 15 వేలు కార్యక్రమంలో సర్పంచ్ కడాత్ చెందర్‌రాథోడ్, ఎంపీటీసీ కడావత్ అంకిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

■ **మాస్టర్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ..**

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని గండిమాసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీ అతికుల్లా మాస్టర్ అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. ఈనెల 21, 22వ తేదీల్లో మెదక్‌లో నిర్వహించిన పోటీల్లో అతికుల్లా జావెలింగ్‌త్రోలో సిల్వర్ మెడల్, డిస్కస్‌త్రో, 400 మీటర్ల రన్నింగ్‌లో బ్రాంజ్ మెడల్‌ను సాధించినట్లు ఆయన తెలిపారు. మూడు మెడల్స్‌ను సాధించిన అతికుల్లాను ఉపాధ్యాయులు అభినందించారు.

■ **రన్నింగ్‌లో బంగారు పతకం**



భిక్కనూరు: ఆర్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్‌లో కాచాపూర్ గ్రామానికి చెందిన జవాన్ సంగెపు సుధాకర్ బంగారు పతకం సాధించాడు. ఆయన ప్రస్తుతం హర్యానా రాష్ట్రంలో పనిచేస్తున్నాడు. ఆదివారం అక్కడ జరిగిన రన్నింగ్ పోటీల్లో ప్రతిభ చూపి పథకం కైవసం చేసుకున్నాడు.

ఆధ్యాత్మికం

■ **ఘనంగా సందల్ పండగ**



దర్గా వద్ద చాదర్ కప్పుతున్న ఎమ్మెల్యే సింధే

మద్నూర్: మండలంలోని శేఖాపూర్ గుట్టపై ఉన్న దర్గా వద్ద సందల్ పండగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే హన్మంత్ సింధేతో పాటు ఆ పార్టీ నాయకులు చాదర్ కప్పి అనంతరం ప్రార్థనలు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏంకే పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, నాయకులు రచ్చ కుషాల్, అక్షయ్‌పటేల్, ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

■ **అల్లమా ప్రభు జాతరలో భక్తుల సందడి**



అల్లమా ప్రభు ఆలయంలో భక్తులు

నస్రుల్లాబాద్: మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి అల్లమా ప్రభు జాతరలో భాగంగా ఆదివారం రథయాత్ర నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీశారు.

■ **29న చండీయాగం**

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని బగలాముఖీ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమైనట్లు పూజారి క్రాంతి కుమార్ తెలిపారు. 29న చండీయాగం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

■ **24 నుంచి ఉత్సవాలు**



దోమకొండలోని మార్కండేయ మందిరం

దోమకొండ: మండల కేంద్రంలోని మార్కండేయ జయంతి ఉత్సవాలు 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మందిరాన్ని అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గణపతిపూజ, రుద్రాభిషేకం, సీతారామ, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు ఐరేని నర్సయ్య తెలిపారు.

సంక్షేమానికి ప్రాధాన్యత

- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే సురేందర్

గాంధారి: అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని ముదెల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారులు గృహప్రవేశాలు చేస్తుంటే సంతోషంగా ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లిలో ఇళ్ల నిర్మాణానికి, చెన్నాపూర్, సీతాయిపల్లిలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకు స్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధా బలరామ్ నాయక్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, ఏఎంసీ చైర్మన్ సత్యం రావు, సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, గాంధారి సర్పంచ్ సంజీవు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, తదితరులు పాల్గొన్నారు.



ముదెల్లిలో ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నిర్మించిన ఇళ్లు పేదలకు ఇవ్వాలి

దోమకొండ: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం పేదలకు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు వేల మంది పేదలు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. నాయకులు అనంతరెడ్డి, అబ్రబోయిన స్వామి, సీతారం మధు, గోపాల్‌రెడ్డి, ప్రసాద్, లింగం పాల్గొన్నారు.



అత్యాధునిక చికిత్సతో క్యాన్సర్ నివారణ

కామారెడ్డి టౌన్/అర్బన్: జీవన శైలి మార్పుతో పాటు అత్యాధునిక చికిత్స ద్వారా క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించవచ్చని క్యాన్సర్ వైద్య నిపుణులు శ్రీకాంత్ శాస్త్రి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో నిర్మలా మోహన్ ఫౌండేషన్ అధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. క్యాన్సర్ మొదటి దశలోనే గుర్తించడానికి 40 ఏళ్లు దాటిన మహిళలు ప్రత్యేకంగా కొన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. రూ. 6 వేలు అయ్యే పరీక్షలను ఫౌండేషన్ ద్వారా రూ. 400 చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్ గౌడ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, రాజేశ్వర్, ఫౌండేషన్ సభ్యులు రవికాంత్, శశికాంత్, ప్రవీణ్, మనోజ్, కళాశాల డైరెక్టర్ బాలాజీరావు, ప్రిన్సిపాల్ సాయిబాబు పాల్గొన్నారు.



క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి హాజరైన ప్రజలు

ప్రతిభకు సన్మానం

భిక్కనూరు: పరుగు పందెం, సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరచిన భిక్కనూరుకు చెందిన దేవుని భరత్, చల్మెడ సాయి తేజను ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, న్యాయవాది గజ్జెల భిక్షపతి, సంఘం ప్రతినిధులు గంగళ్ల స్వామి, ఉప్పరి రాములు, దేవుని సాయిలు, యాదగిరి, వెంకటేశం, లక్ష్మినారాయణ, నర్సింలు, రమేషు, బాడు, రవి సిద్ద రాములు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

సంక్షిప్తం

25న రక్తదాన శిబిరం

లింగంపేట: మండలంలోని పర్మళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 25న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు రాజాగౌడ్ తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

ఎల్‌వోసీ అందజేత

తాడ్వాయి: మండలంలోని నందివాడకు చెందిన మాలజంగం గంగాదర్‌కు చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 1.50 లక్షల విలువ చేసే ఎల్‌వోసీ అందజేశారు.

అడ్మిషన్లు ప్రారంభం

బాన్సువాడ రూరల్: మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో 2023–24 ఏడాదికి 5వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు ఆన్‌లైన్‌లో, నేరుగా కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీఎంఆర్ఎస్ గర్ల్స్ బాన్సువాడ ప్రిన్సిపల్ కౌసర్‌బేగం తెలిపారు. 75 శాతం సీట్లు మైనారిటీలకు, 25శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలకు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

ప్రమాదకరంగా ప్రయాణిస్తే చర్యలు

మద్నూర్: వాహనాల్లో మోతాదుకు మించి ప్రమాదకరంగా ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై శివకుమార్ హెచ్చరించారు. మద్నూర్, సలాబత్‌పూర్ వద్ద ఆదివారం సిబ్బందితో కలిసి ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు.

సర్వీసు నిబంధన లేకుండా బదిలీ చేయాలి

కామారెడ్డి అర్బన్: ఉపాధ్యాయులకు కనీస సర్వీసు నిబంధన లేకుండా బదిలీలకు అవకాశం కల్పించడంతో పాటు ఒకే స్టేషన్‌లో ఐదేళ్లు పూర్తయిన ఉపాధ్యాయులకు తప్పనిసరి బదిలీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.రాజవర్ధన్, ఎ.సాయిలు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

అరెస్ట్ చేయడం దారుణం

బాన్సువాడ టౌన్: న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో శాంతియుతంగా ఆందోళన చేయాలనుకున్న జీవో 317 బాధిత ఉపాధ్యాయులను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్ పేర్కొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లె బాల్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా వంగేటి పెద్ద నర్సరెడ్డి, మన్నె గంగారెడ్డి, ప్రధానకార్యదర్శిగా ఏనుగు సురేందర్‌రెడ్డి, కోశాధికారిగా కుంట నర్సరెడ్డిని ఎన్నుకున్నారు. వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా కుంట సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బద్దం రాజిరెడ్డి, కర్దార్శిగా ఏనుగు భాస్కర్‌రెడ్డి, కోశాదికారిగా వంగేటి నర్సరెడ్డి, సలహాదారులుగా వి. నర్సరెడ్డి, ఏనుగు బాపురెడ్డి, నాగార్తి బాల్‌రెడ్డి, కుంట గంగారెడ్డి, బీంరెడ్డి ఎన్నికయ్యారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఎల్లారెడ్డి: మద్యం సేవించి వాహనాలు నడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

రుణాల కోసం నేడు ఇంటర్వ్యూలు

రాజంపేట: మైనారిటీ కార్పోరేషన్ నుంచి రుణం కోసం దరఖాస్తున్న చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు.